మురుగు సమస్య



ఎంఏనగర్‌- ప్రశాంత్‌నగర్‌ కాలనీ రోడ్డుపై పారుతున్న మురుగు

మియాపూర్‌: ప్రధానరోడ్డుపై మురుగు ప్రవాహంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మియాపూర్‌లోని ఎంఏనగర్‌ నుంచి ప్రశాంత్‌నగర్‌ కాలనీకి వెళ్లే రోడ్డులో గత 3 నెలలుగా మురుగు పారుతోంది. దీనికితోడు ఈ రోడ్డులో గుంతలు ఉండడం .. ఇందులో మురుగు చేరి గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనాలు రాకపోకల సమయంలో మురుగునీరు మీద పడుతోందని పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

సీఐటీయూతోనే కార్మికులకు న్యాయం

పటాన్‌చెరు టౌన్‌: సీఐటీయూ ద్వారానే కార్మికులకు న్యాయం జరుగుతోందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని కిర్బీ పరిశ్రమలో కొత్తగా 69 మందికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ... పరిశ్రమలో గతంలో 44 మందిని, ఇప్పుడు 69 మందిని పర్మినెంట్‌ చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

భళా.. కూచిపూడి నృత్యం



మాదాపూర్‌: దసరా ఉత్సవాల్లో భాగంగా శిల్పారామంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా గురువారం డాక్టర్‌ టికె సరోజ శిష్యబృందం మ్యూజికల్‌ ఫ్యాబ్రిక్‌ ది పిక్చర్‌ ఆఫ్‌ డైవర్సిటీ సంగీత విభావరిలో హార్మోనియం సోహం, తబలా, మృదంగం రహితవర్మన్‌, బీట్‌ బాక్సింగ్‌ రాణాప్రతాప్‌, కీబోర్డు వైష్ణవ, గాత్రం సుస్వర, మధురిమ, అనుష్క, ఆనందిత, ప్రియాంష్‌, కౌశేయ, సోముల గానం సందర్శకులను ఆకట్టుకుంది. అనూష శ్రీనివాస్‌ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో గజవదన, వరవీణ, దశావతారం, తిల్లాన అంశాలను మాన్య, మానస, లోచన, శ్రీలాస్య, సాత్విక, లలిత, కీర్తి, లాస్య, తన్వి, దీక్షిత, హెర్షిక తదితరులు ప్రదర్శించారు.

పొగాకు రహిత సమాజానికి కృషి చేద్దాం

పటాన్‌చెరు టౌన్‌: పొగాకు రహిత సమాజానికి కృషి చేద్దామని పొగాకు నియంత్రణ విభాగం జిల్లా సూపర్‌వైజర్‌ విష్ణువర్ధన్‌ రెడ్డి అన్నారు.గురువారం పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రి బస్టాండ్‌ పరిసర ప్రాంతాలు, మార్కెట్‌లో పొగాకు వాడకం ద్వారా కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌ రెడ్డి మాట్లాడుతూ... పొగాకు వాడకం పెరిగిపోయిందని కేంద్ర ప్రభుత్వం 60 రోజులు టుబాకో ఫ్రీ యూత్‌ క్యాంపెయిన్‌ 2.0 ప్రారంభించిందన్నారు. పొగాకు రహిత గ్రామాలు, విద్యాసంస్థలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. సిగరెట్‌, గుట్కా పాన్‌ మసాలా తీసుకోవడం వల్ల చిన్న వయసులోనే క్యాన్సర్‌, గుండె జబ్బులు, ఊపిరితిత్తులు వ్యాధుల బారిన పడుతున్నారు. బహిరంగ ప్రదేశంలో పొగాకు తాగినప్పుడు ఇతరులు పీల్చడం ద్వారా వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు.కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, పోలీస్‌ సిబ్బంది పాల్గొన్నారు.

పార్కు స్థలానికి ఇచ్చిన ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయండి



డీసీ ముకుంద్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి

శేరిలింగంపల్లి: సుదర్శన్‌నగర్‌ కాలనీ పార్కు స్థలానికి ఇచ్చిన ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయాలంటూ శేరిలింగంపల్లి సర్కిల్‌ డిప్యూటీ కమిషనర్‌ ముకుంద్‌ రెడ్డికి జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి గురువారం వినతిపత్రం అందజేశారు.సర్వే నంబరు 88/1, 89/1, మరియు 87లలో 14 ఎకరాల్లో 1989లో సుదర్శన్‌నగర్‌ లేఅవుట్‌లో ఏర్పాటు చేశారని వివరించారు. లేఅవుట్‌ ఏర్పాటు సమయంలో 3,477 గజాల్లో పార్కు, కామన్‌ స్థలాలు కాలనీవాసుల అవసరాల కోసం చూపారని తెలిపారు. వినతి పత్రాన్ని జోనల్‌ కమిషనర్‌ ఉపేందర్‌రెడ్డికి కూడా అందజేసినట్టు చెప్పారు.

అక్రమ రెడీమిక్స్‌లను తొలగించండి

మణికొండ: జనావాసాల పక్కన అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అక్రమ రెడీమిక్స్‌లను వెంటనే తొలగించాలని బీఆర్‌ఎస్‌ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు డి.సీతారాం డిమాండ్‌ చేశారు. ఈ రెడీమిక్స్‌ల వల్ల మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మైహోం అవతార్‌, హాల్‌మార్క్‌ వినిసియా గేటెడ్‌ కమ్యూనిటీలలో నివసిస్తున్న ప్రజలు వాటితో ప్రతి రోజూ పడుతున్న ఇబ్బందులను గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాత్రి, పగలు తేడా లేకుండ పెద్ద శబ్దాలతో అవి నడవటంతో పాటు వచ్చి పోయే వాహనాలతో రోడ్డంతా పాడై పోయిందన్నారు. దుమ్ము, ధూళితో ప్రజలకు శ్వాస కోశ వ్యాధులు వస్తున్నాయన్నారు. పార్టీ వర్కింగ్‌ అధ్యక్షుడు కె.ధన్‌రాజ్‌, నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, ఎ.లక్ష్మణ్‌రావు, రాజేంద్రప్రసాద్‌, కె.కృష్ణస్వామి, గౌతమ్‌రెడ్డి, రాహుల్‌ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచి అదృశ్యమై.. చెరువులో శవమై..

రాజేంద్రనగర్‌: ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి చెరువులో శవమై తేలిన సంఘటన రాజేంద్రనగర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... హనుమాన్‌నగర్‌ ప్రాంతానికి చెందిన నిరంజన్‌(30) రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 8వ తేదీన ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లిన నిరంజన్‌ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆయన జాడ తెలియలేదు. గురువారం ఉదయం పత్తికుంట చెరువులో ఓ శవం తేలి ఉందని స్థానికులు రాజేంద్రనగర్‌ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. స్థానికులు మృతదేహాన్ని పరిశీలించి నిరంజన్‌గా గుర్తించారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు వచ్చి పరిశీలించి నిరంజన్‌గా నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌లో..దుర్గాదేవిగా రాజరాజేశ్వరీమాత



రాయదుర్గంలోని మండపం వద్ద ..



గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో..



రాయదుర్గం శ్యామ్‌లేట్‌వీధిలో ఊర పోచమ్మ ఆలయంలో కుంకుమార్చన



కొండాపూర్‌లో.. అమ్మవారికి ప్రత్యేక అలంకారం



గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో చండీహోమం

దేవీ.. దుర్గాదేవి

“ దేవీశరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా గురువారం అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయాలు, మండపాల వద్ద సామూహిక కుంకుమార్చనలు, పారాయణాలు నిర్వహించారు. శివసాయి క్షేత్రంలో చండీహోమం, నవచండీయాగం నిర్వహించారు.
-రాయదుర్గం ”



కొండాపూర్‌లోని ప్రేమ్‌నగర్‌ బీ బ్లాక్‌లో అమ్మవారి పూజలో ఎమ్మెల్యే గాంధీ, స్థానికులు



సాయిఐశ్వర్య కాలనీలో ముత్యాలమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన



చందానగర్‌ జీహెచ్‌ఎంసీ ఆఫీస్‌లో.. డీసీ మోహన్‌రెడ్డి, అధికారులు



రాయదుర్గంలోని శ్యామ్‌లేట్‌ వీధిలో..



నల్లగండ్ల సబ్‌స్టేషన్‌లో.. సైబర్‌సిటీ సూపరింటెండెంట్‌ ఇంజనీర్‌ చంద్రశేఖర్‌, ఇతర అధికారులు



రాయదుర్గంలో..

ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలి

హెచ్‌సీయూ వీసీ ప్రొఫెసర్‌ బీజేరావు



మాట్లాడుతున్న జిల్లా మలేరియా ఆఫీసర్‌ డాక్టర్‌ రాకేష్‌ తదితరులు

రాయదుర్గం: మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్‌ ప్రొఫెసర్‌ బీజేరావు సూచించారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ క్యాంపస్‌లోని హెల్త్‌ సెంటర్‌, సైకలాజికల్‌ కౌన్సిలింగ్‌ యూనిట్‌ సంయుక్త ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం యొక్క థీమ్‌తో మానసిక ఆరోగ్యం కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సగం మంది కార్యాలయంలోనే గడుపుతారని, కాబట్టి సానుకూల మానసిక, సామాజిక, మానసిక అలవాట్లను కలిగి ఉండటం ఆరోగ్యకరమైన మనస్సుకు ఎంతో అవసరమన్నారు. క్యాంపస్‌లోని అన్ని కార్యాలయాల్లో సానుకూల మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో హెచ్‌సీయూ రిజిస్ట్రార్‌ డాక్టర్‌ దేవేష్‌నిగమ్‌, హెల్త్‌ సెంటర్‌ వైద్య బృందం, సైకలాజికల్‌ కౌన్సెలింగ్‌ యూనిట్‌ బృందం పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ బీజేరావు, రిజిస్ట్రార్‌ డాక్టర్‌ దేవేష్‌నిగమ్‌

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి అర్బన్‌ ప్రైమరీ హెల్త్‌ సెంటర్‌లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మలేరియా అధికారి డాక్టర్‌ రాకేష్‌ హాజరయ్యారు. మండల పరిధిలోని ఏఎన్‌ఎంలు, హెల్త్‌ సెంటర్‌ సిబ్బందికి మానసిక సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌ శ్రీశైలం, డాక్టర్‌ శైలజ, సీహెచ్‌ఓ సీహెచ్‌ స్వామి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గచ్చిబౌలి: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గచ్చిబౌలి ఎస్‌ఐ భాను ప్రకాశ్‌ తెలిపిన వివరాల ప్రకారం .. కొండాపూర్‌లోని ఆర్చర్‌ ఇంటర్నేషనల్‌ స్కూల్‌కు ఎదురుగా ఉన్న టీస్టాల్‌ ఫుట్‌పాత్‌పైన ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉంది. స్థానికులు సమాచారం ఇవ్వగా, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా, చనిపోయిన వ్యక్తి వయస్సు 30 నుంచి 35 ఏళ్లు ఉంటుందని చెప్పారు. మృతుడు బ్లూరంగు జీన్స్‌, బ్లూ, బ్లాక్‌ రంగు గల్లల చొక్కా ధరించి ఉన్నాడు. ఎడమవైపు ఛాతీపై శ్రీదేవి అనే టాటూ ఉంది. ఎడమచేయి మీద వీరా అనే టాటూ ఉంది. కుడి చేతిపై అమ్మ, నాన్న, వీడీ అనే టాటూ ఉంది. తెలిసిన వారు ఉంటే 9490617127 నంబరులో సంప్రదించాలన్నారు.

దసరా.. బొమ్మల కొలువు

శేరిలింగంపల్లి: దశావతారాలు, కొండపల్లి బొమ్మలు, భాగవతం, రామాయణం, భగవద్గీత, చోటా భీమ్‌, చుట్కి, జగ్గు, కాలియా, రాజు, డోలు, మోటు, పత్లు, సింగం, డాక్టర్‌ ఝుటకా, పెళ్ళిపల్లకి, బ్యాండు వారు, గంగిరెద్దు, కాడెద్దులు, ఎద్దుల బండి, పక్షులు, జంతువులు, కూరగాయలు, పండ్లు, గుడిసెలు, పెంకుటిల్లు, తాటిచెట్లు, గీతకల్లు, కాకి నీళ్ళ కుండ, ఏనుగు మావటివాడు, డాల్‌హౌజ్‌, నీటి ఫౌంటేన్ల బొమ్మలు కొలువుదీరాయి. ఈ బొమ్మల కొలువుకు పల్లెటూరు సంత, పల్లెటూరు వాతావరణం ప్రత్యేకంగా నిలిచాయి. శేరిలింగంపల్లి ఆలింద్‌ ఎంప్లాయిస్‌ హౌసింగ్‌ కాలనీలోని సాయికిరణ్‌ అపార్ట్‌మెంట్‌లో ప్లాట్‌ నంబర్‌ 403లో నివాసముండే జలజకుమారి, మురళీధర్‌, శ్రీజ, శ్రీపూజ కుటుంబం తమ ఇంట్లో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా దసరా పర్వదినం సందర్భంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఏటా అయిదు రోజులపాటు ఈ బొమ్మల కొలువును నిర్వహిస్తూ పరిసరప్రాంతాల వారిని పిలిచి తాంబూలాలు, పిల్లలకు బహుమతులు ఇస్తుంటారు. కార్యక్రమంలో శశికాంత్‌, రూప, ప్రసన్న, సుబ్రహ్మణ్యం, రఘుమల్లిక్‌, శ్రీవిద్య, వాసు, నవ్య, కాత్యాయిని, భవాని, మధు రవాణి, సత్యనారాయణ పాల్గొన్నారు



తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



శేరిలింగంపల్లి/ మియాపూర్‌: తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని మియాపూర్‌, లింగంపల్లి రైల్వే స్టేషన్‌ వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌ యాదవ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలిపేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీకి రాష్ట్రంలో రోజురోజుకూ ఆదరణ పెరుగుతుందని, పార్టీ ముఖ్య నాయకులు 500 తగ్గకుండా సభ్యత్వ నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాఘవేంద్రరావు, మణిభూషన్‌, నాగుల్‌ గౌడ్‌, రవీందర్‌రావు, మాణిక్‌రావు, నవీన్‌గౌడ్‌, అరుణ్‌కుమార్‌, ఎల్లేష్‌, నర్సింగ్‌ యాదవ్‌, నరసింహాచారి, లక్ష్మణ్‌, గణేష్‌, రాజేష్‌ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



కాంగ్రెస్‌ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్‌

చందానగర్‌: శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళికతో ముందుకు సాగుతామని కాంగ్రెస్‌ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్‌ పేర్కొన్నారు. గురువారం మాదాపూర్‌ డివిజన్‌ పరిధి గోకుల్‌ప్లాట్స్‌లోని శంకర్‌యాదవ్‌ పార్కును స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు మన్నెపల్లి సాంబశివరావు, లక్ష్మీ, శ్రీనివాస్‌, ప్రసాద్‌ తదితరులు పాల్గొన్నారు.



గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో..



తారానగర్‌లో..



శిల్పారామంలో బతుకమ్మ ఆడుతున్న సిబ్బంది

బతుకమ్మ వేడుకలు

రాయదుర్గం/శేరిలింగంపల్లి: పూల పండుగ బతుకమ్మ వేడుకలను గురువారం పలుచోట్ల నిర్వహించారు. అందులో భాగంగా రాయదుర్గం, టెలికామ్‌నగర్‌, తారానగర్‌ వంటి ప్రాంతాలలో పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడారు. కాలనీలు, బస్తీలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

టీహబ్‌లో..

రాయదుర్గం: టీ కన్సల్ట్‌ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను హైదరాబాద్‌ నాలెడ్జి సిటీలోని టీహబ్‌ ప్రాంగణంలో నిర్వహించారు. బుధవారం రాత్రి నిర్వహించిన ఈ వేడుకల్లో ఫిలిప్పిన్స్‌ రాణి మారియా లియోనారాటోరెస్‌ పాల్గొన్నారు. బతుకమ్మను ఎత్తుకుని ఆడారు. కార్యక్రమంలో టీకన్సల్ట్‌ ఛైర్మన్‌ సందీప్‌ మక్తాలా, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకల్లో ఫిలిప్పిన్స్‌ దేశ రాణి మారియాలియోనారాటోరెస్‌, టీ కన్సల్ట్‌ ప్రతినిధులు







టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న కాలనీవాసులు